



APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com






సంపుటి :9 సంచిక : 210 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 05-01-2023 గురువారం పేజీలు :4 వెల : రూ.3/-

















# లక్ష్యాల సాధనలో సచివాలయాల కీలక పాత్ర : సీఎం జగన్



**అమరావతి :** గ్రామ, వార్డు సచివాలయాలపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయాల్లో మెరుగైన పనితీరు, సమగ్ర పర్యవేక్షణ, సుస్థిర ప్రగతి లక్ష్యాల సాధనలో సచివాలయాల కీలక పాత్ర, సచివాలయాల్లో ఏర్పడ్డ ఖాళీల భర్తీ తదితర అంశాలపై సీఎం సమగ్ర సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పరిపాలనలో విప్లవాత్మక మార్పుగా గ్రామ, వార్డు సచివాయాలను ఏర్పాటు చేశామన్నారు. "చివరి స్థాయి వరకూ సమర్థవంతమైన డెలివరీ మెకానిజమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేశాం. ఇలాంటి వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలి. సరైన ఎస్‌ఓపీలు, పర్యవేక్షణ లేకపోతే ప్రయోజనం ఉండదు. సిబ్బంది హాజరు దగ్గర నుంచి అన్నిరకాలుగా పర్యవేక్షణ ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో మధ్యాహ్నం 3 గంటలనుంచి 5 గంటలవరకూ స్పందన నిర్వహించాలి. ప్రభుత్వ విభాగాల వారీగా మండలాల స్థాయిలో పర్యవేక్షణ ఉండాలి. రిపోర్టింగ్ స్ట్రక్చర్ పటిష్టంగా ఉండాలి" అని సీఎం పేర్కొన్నారు.

**సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..**

గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిపై విభాగాల వారీగా మండల స్థాయిలో పర్యవేక్షణ ఉండాలి. ఎవరెవరు ఏం చేయాలన్నదానిపై చాలా స్పష్టత ఉండాలి. విధులు, బాధ్యతలపై ఎస్‌ఓపీలు ఉండాలి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి. అర్జీల పరిష్కారం కూడా చాలా ముఖ్యమైనదన్నారు. వాటి పరిష్కారంలో నాణ్యత ఉండాలి. ఒకే అర్జీ మళ్లీ వచ్చినప్పుడు మళ్లీ అదే వ్యవస్థ దాన్ని పరిశీలించే బదులు, ఆ పై వ్యవస్థ పరిశీలన చేసి ఆ అర్జీని పరిష్కరించాలి. రీ వెరిఫికేషన్ కోసం పై వ్యవస్థకు వెళ్లడం అన్నడం అన్నది ప్రధానమన్నారు. ఈ అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అప్పుడే గ్రామ, వార్డు సచివాలయాలు సమర్థవంతంగా పనిచేయగలుగుతాయి. అధికారులు ఓనర్‌షిప్ తీసుకోవాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. ప్రభుత్వ శాఖాధిపతులు ప్రతి నెల 2 సచివాలయాలను తప్పనిసరిగా సందర్శించాలి. దీనివల్ల వాటి సమర్థత పెరుగుతుంది. సచివాలయాల స్థాయిలో మెరుగైన సేవలు అందాలి. ప్రభుత్వంలో సమర్థవంతమైన ఉద్యోగులు ఉన్నారు. వారి సేవలు ప్రజలకు అందాలి. అప్పుడే ప్రజలకు అన్నిరకాలుగా ఉపయోగం, అనుకున్న లక్ష్యాలను కూడా సాధించగలుగుతామన్నారు. సిబ్బందితో మంచి సమన్వయం కోసం, వారు అందుబాటులో ఉండేలా మెరుగైన విధానాలను అవలంభించాలి. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వాడుకోవాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే వీటన్నింటి లక్ష్యమన్నారు. అందుకనే ప్రతి ప్రభుత్వ విభాగంలోనూ ఫేషియల్ రికగ్నైజేషన్‌తో కూడిన హాజరును అమలు చేయాలి. ప్రభుత్వ శాఖాధిపతుల నుంచే ఇది అమలు అయితే కింది స్థాయిలో కూడా అందరూ అమలు చేస్తారు

?దీనివల్ల సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల వినతులకు సంబంధించిన పరిష్కారంపై దృష్టిపెడతారు. లేకపోతే అంతిమంగా ఇబ్బందులు పడేది ప్రజలేనన్నారు. సుస్థిర ప్రగతి లక్ష్యాలపై గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి అవగాహన కల్పించాలి. అప్పుడే ఆ లక్ష్యాలను అందుకోగలమన్నారు. గ్రామస్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినప్పుడు సుస్థిర ప్రగతి లక్ష్యాలను అందుకోగలమన్నారు. లేకపోతే ఆ లక్ష్యాల సాధనలో పురోగతి కనిపించదు. సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో దేశంలో ఏపీ నంబర్‌ఒన్‌గా నిలవాలి. అలాగే సచివాలయాల్లో సాంకేతిక పరికరాల విషయంలో ఎలాంటి లోపం ఉండకూదు. టెక్నాలజీ పరంగా, సాంకేతిక పరికరాల పరంగా వారికి లోటు ఉండకూడదు. నిరంతరం టెక్నాలజీని అప్‌డేట్ చేయాలి, వారిని అప్‌డేట్‌గా ఉంచాలి.

**గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీల భర్తీకి సీఎం ఆమోదం**

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏర్పడ్డ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. గత నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టారని మంచి పేరు వచ్చింది. మళ్లీ ఎలాంటి లోపం లేకుండా సమర్థవంతంగా వీరి నియామక ప్రక్రియను చేపట్టాలి. అన్ని ప్రభుత్వ విభాగాలనుంచి ఖాళీల వివరాలను సేకరిస్తున్నామని సీఎంకు తెలిపిన అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు కల్లా రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామస్థాయి సచివాలయం వరకూ కూడా ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు అమలు చేయాలి. అన్ని గ్రామ సచివాలయాలను వైర్డ్ ఇంటర్నెట్‌తో అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం వైర్‌లెస్ ఇంటర్నెట్‌తో నడుస్తున్న 2,909 గ్రామ సచివాలయాలను వైర్డ్‌ఇంటర్నెట్‌తో అనుసంధానం చేయాలన్నారు. గ్రామంలోని ఆర్బీకేలు, విలేజ్ సెక్రటేరియట్స్‌లో కూడా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అంగన్‌వాడీలను కూడా సచివాలయాల పర్యవేక్షణలోకి తీసుకురావాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

## ఐరోపా, అమెరికాకు నచ్చకున్నా రష్యా నుంచి చమురు కొంటాం

**వియన్నా:** ఐరోపా, అమెరికాలకు నచ్చకపోయినా సరే రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటూనే ఉంటామని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సోమవారం ఆస్ట్రియా జాతీయ ప్రసార సంస్థ ఓఆర్ఎఫ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. రష్యా నిరుడు ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దండెత్తినప్పుడే ఐరోపా దేశాలు ఎందుకు చమురు దిగుమతులను బంద్ చేయలేదని ప్రశ్నించారు. అప్పటి నుంచి అవి భారత్ కన్నా ఆరు రెట్లు ఎక్కువగా రష్యన్ చమురును దిగుమతి చేసుకున్నాయని ఆయన గుర్తు చేశారు. ఐరోపా దేశాలు తమ ప్రజలకు ఇబ్బంది కలగని రీతిలో రష్యన్ చమురు దిగుమతులను క్రమక్రమంగా తగ్గించుకొంటూ వచ్చాయన్నారు. 60,000 యూరోల తలసరి ఆదాయం గల ఐరోపా దేశాలు తమ ప్రజల ప్రయోజనాల కోసం అంతగా శ్రద్ధ తీసుకొంటున్నప్పుడు, కేవలం 2,000 డాలర్ల తలసరి ఆదాయం గల భారతీయుల ప్రయోజనాల గురించి తామెంత శ్రద్ధ వహించాలని జైశంకర్ ప్రశ్నించారు. చమురుకు ఎక్కువ ధర పోసే స్థితిలో భారత్ లేదని చెప్పారు. ఐరోపా దేశాలు రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గించి పశ్చిమాసియా నుంచి కొంటున్నందున మార్కెట్‌లో వాటి ధరలు పెరిగిపోతున్నాయన్నారు. ఒకప్పుడు భారత్‌కు కేవలం 0.2 శాతం చమురు దిగుమతులు రష్యా నుంచి వస్తే ఇప్పుడవి 20 శాతానికి చేరుకున్నాయి. సరిహద్దుపై భారత్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలను చైనా ఉల్లంఘించినందునే ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. భారతదేశంపై పాక్ రెచ్చగొడుతున్న సీమాంతర ఉగ్రవాదాన్ని చూసి ప్రపంచం ఆందోళన చెందాలని హెచ్చరించారు. పాకిస్థాన్ నగరాల్లో బాహాటంగానే ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడుస్తున్నా ఆ సంగతి అక్కడి ప్రభుత్వానికి తెలియదనుకోవాలా? అని ప్రశ్నించారు.

## ఫోన్ల వల్లే 89 మంది సైనికులు చనిపోయారు: రష్యా

**రష్యా :** దొనెట్స్క్‌లో ఉక్రెయిన్ క్షిపణి దాడి ఘటనపై రష్యా మరోసారి స్పందించింది. నూతన సంవత్సరం వేళ.. సైనికులు నిబంధనలను ఉల్లంఘించి మొబైల్ ఫోన్లను వినియోగించడం వల్లే ఈ దాడి జరిగిందని ఆరోపించింది. ఈ ఘటనలో మొత్తం 89 మంది సైనికులను కోల్పోయినట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం తెల్లవారుజామున రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఓ వీడియో ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఇటీవల భారీ ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. జనవరి 1న తూర్పు దొనెట్స్క్ ప్రాంతంలో రష్యా సైనికులు బస చేసిన శిబిరంపై ఉక్రెయిన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈ ఘటనలో వందల మంది సైనికులు మరణించినట్లు ఉక్రెయిన్ చెప్పగా.. 63 మంది సైనికులను కోల్పోయినట్లు రష్యా తొలుత ప్రకటించింది. అయితే ఈ ఘటన నేపథ్యంలో మాస్కో మిలిటరీ కమాండర్లపై సోషల్‌మీడియా వేదికగా ప్రజాగ్రహం మొదలైంది. ఈ క్రమంలో రక్షణ శాఖ స్పందించింది.

## చీకటి జీవోలతో ఎవరిని బెదిరిస్తారు?..

### - పోలీసుల తీరుపై చంద్రబాబు ఆగ్రహం



**పెద్దూరు:** తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు పోలీసులు అడ్డు తగిలారు. కుప్పం నియోజకవర్గంలో అడుగుపెట్టిన కాసేపటికే అనుమతి లేదంటూ నోటీసులు ఇచ్చే ప్రయత్నం చేశారు. నోటీసులు తీసుకునేందుకు నిరాకరించిన చంద్రబాబు ..తాఖీదులు ఎందుకు ఇస్తున్నారో రాత పూర్వక వివరణ ఇవ్వాలని కోరారు. తన పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వరని నిలదీశారు.

బెంగళూరు విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో కుప్పం నియోజకవర్గం పరిధిలోని పెద్దూరు చేరుకున్న చంద్రబాబును పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే ఆయన మీడియాతో మాట్లాడారు." ఇది నా సొంత నియోజకవర్గం. ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. గత నెలలో కుప్పం నియోజకవర్గానికి వస్తానని డీజీపీకి పర్యటన వివరాలు పంపించా. అక్కడి నుంచి ఎస్పీకి పంపించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 1 తీసుకొచ్చింది. సీఎం, పోలీసుల దయాదాక్షిణ్యాలతో మీటింగ్‌లు పెట్టాలని జీవో తెచ్చారు. నిన్న సీఎం మీటింగ్ పెట్టారు. రాజమహేంద్రవరంలో రోడ్లు బ్లాక్ చేశారు. విద్యా సంస్థలు మూసేశారు. ఆర్టీసీ బస్సులు వాడుకున్నారు. జగన్‌కు ఓ రూలు.. నాకు ఓ రూలా? జగన్ పని అయిపోయింది. ఇంకోసారి గెలవడు. ఇంటికి పోయే రోజులు దగ్గరికి వచ్చాయని భయపడే చీకటి జీవో తెచ్చారు. ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరూ తిరిగే స్వేచ్ఛ ఉంది. నా సొంత ఇంటికి నేను రాకుండా ఉండాలనే ఆంక్షలు పెట్టారు.

**జగన్ మాదిరి హత్యా రాజకీయాలు చేయం..**

నా దగ్గర చాలా క్లియర్‌గా ఆధారాలు ఉన్నాయి. జగన్ పని అయిపోయింది. అందుకే ఈ పనికిమాలిన చర్యలకు పాల్పడుతున్నారు. కుప్పంలో నా పర్యటన ఎందుకు అడ్డుకుంటున్నారో లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వాలని అడిగితే డీఎస్పీ వెళ్లి పోయారు. 1861 పోలీసు యాక్టు 30 ప్రకారం జీవో ఇచ్చామని చెబుతున్నారు. 1861 పోలీసు చట్టానికి 1946లో చేసిన సవరణను ప్రస్తావించలేదు. ఈరోజు రాష్ట్రంలో ప్రజలంతా ప్రభుత్వం తీరుపై విసిగిపోయారు. ఎక్కడ రోడ్‌షో పెట్టినా వారి సమస్యలు చెప్పేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈనెల 2వ తేదీ జీవో ఇస్తారు.. ఒకటో తేదీ నుంచే జీవో అమల్లో ఉందని పలమనేరు డీఎస్పీ చెబుతారు.. ఇదే విధానం. ఏ చట్టం కింద నా నియోజకవర్గానికి నన్ను రానీయకుండా అడ్డుకుంటున్నావ్. నా నియోజకవర్గ ప్రజలతో మాట్లాడే హక్కులేదా? చీకటి జీవోలతో ఎమర్జెన్సీ విధించాలనుకుంటున్నారా? అందుకే చెప్పా.. సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి. ఇది నా నియోజకవర్గం. కుప్పంలో ఎవరిని కదిలించినా తెలుగుదేశం గుండె చప్పుడు వినిపిస్తుంది. చట్టాన్ని గౌరవిస్తా. జగన్ మాదిరి హత్యా రాజకీయాలు చేయం. ప్రజాస్వామ్యం కోసం రాజకీయాలు చేస్తా. ప్రజలను కలవకుండా చేయాలని చూస్తే సహించను" అని హెచ్చరించారు.

**నా ప్రచార వాహనం తెచ్చే వరకు ఇక్కడే ఉంటా..**

చంద్రబాబు మీడియాతో మాట్లాడుతున్న క్రమంలోనే పోలీసులు మరోసారి నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నించారు. "నాకు మైక్ ఎందుకు ఇవ్వరు? రోడ్ షోకు అనుమతి ఎందుకివ్వరు? జవాబు చెప్పాలి. గతంలో నేను కుప్పం వచ్చినప్పుడు 74 మందిపై కేసులు పెట్టారు. 10మందిని జైల్లో పెట్టారు. నన్ను కూడా జైల్లో పెట్టండి అందులోనే ఉంటా. నేను రోడ్లపై మాట్లాడుతున్నా.. రోడ్లు తవ్వట్లేదు" అంటూ పోలీసుల తీరును చంద్రబాబు తప్పుబట్టారు. ప్రచార వాహనం తీసుకు రాకుంటే ఇక్కడే ధర్నా చేస్తానని హెచ్చరించారు. ప్రచార రథం తెచ్చే వరకు పెద్దూరులో పాదయాత్ర చేస్తానని అక్కడి నుంచి గ్రామంలోకి వెళ్లారు.

# ఈ తోక వంకర తీసేదెట్లా?

కొత్త ఏడాది ఇలా ఆరంభమవుతుందని కశ్మీర్ ప్రజలు ఊహించలేదు. అందరూ శాంతి, సంతోషాలను కోరుకుంటున్న వేళ జమ్మూలో తీవ్రవాదం జడలు విప్పి, 12 గంటల్లో ఆరుగురిని పొట్టనబెట్టుకున్న తీరు మనసును కలచివేస్తుంది. కశ్మీర్ లోయతో పోలిస్తే ప్రశాంతమైన జమ్మూలో ఇలాంటి ఘటన జరగడం విషాదం. 2019లో ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా భారత్ ప్రకటించిన జమ్మూ%--% కశ్మీర్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, ఎన్నికల ప్రక్రియను పునరుద్ధరించకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా తీవ్రవాదులు ఈ దుశ్చర్యలకు దిగినట్టు కనిపిస్తోంది.

ఇది పాక్ ప్రేరేపిత తీవ్రవాద చర్య అని అర్థం చేసుకోవడం బ్రహ్మవిద్యేమీ కాదు. కాకపోతే, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఐక్యరాజ్య సమితిలో మాట్లాడుతూ, తీవ్రవాద కేంద్రస్థానంగా పాకిస్తాన్‌ను ప్రస్తావించి, ఈ ధోరణిని మార్చుకోవాలంటూ హితవు చెప్పిన పక్షం రోజులకే ఈ ఘాతుకం జరగడం శోచనీయం. మారని పాక్ వక్రబుద్ధికి మరో తార్కాణం.

తాజా ఘటన పూర్వాపరాలు దిగ్భ్రాంతికరం. జమ్ము–కశ్మీర్ సరిహద్దు జిల్లాలో రజౌరీ పట్నానికి 8 కిలోమీటర్ల దూరంలోని ధాంగ్రీలో జనవరి 1 సాయంత్రం 7 గంటల వేళ ఖాకీ దుస్తులు ధరించిన తీవ్రవాదులు అక్కడి అల్పసంఖ్యాక వర్గానికి చెందిన మూడు ఇళ్ళలోకి జొరబడ్డారు. విచక్షణారహితంగా కాల్పులు జరిపి, నలుగురు పౌరుల ప్రాణాలు తీశారు. పలువురిని గాయపరిచి, అక్కడ నుంచి ఉడాయించారు. ఆ తుపాకీ దాడులు ముగిసిన కొద్ది గంటల్లోనే ఆ ఇళ్ళ దగ్గరే ఒక చోట తీవ్రవాదులు ఉంచిన బాంబులు పేలి ఇద్దరు చిన్నారులు బలయ్యారు. దర్యాప్తుకు వచ్చే భద్రతాదళ ఉన్నతాధికారులే లక్ష్యంగా ఆ బాంబులు పెట్టడం, ఆధార్ కార్డుల ద్వారా గుర్తుపట్టి మరీ ఎంపిక చేసినవారినే తుపాకీ కాల్పులతో చంపడం తీవ్రవాదుల కక్షను తేటతెల్లం చేస్తోంది.

కశ్మీర్‌లో తీవ్రవాదం వైపు కొత్తగా ఆకర్షితులవుతున్నవారిని వేగంగా నిర్వీర్యం చేస్తున్నామని అక్కడి ఉన్నతాధికారుల ఉవాచ. నిన్న గాక మొన్న ముగిసిన 2022లో 100 మంది కొత్తగా తీవ్రవాద మార్గంలోకి రాగా, 65 మందిని ఎన్‌కౌంటర్ చేశామనీ, వారిలోనూ 58 మందిని (89 శాతం) చెడు దోవ తొక్కిన తొలి నెలలోనే మట్టికరిపించామనీ లెక్కలు చెబుతున్నారు. ఎంతమంది తీవ్ర వాదులు కొత్తగా వస్తున్నదీ, పోతున్నదీ మన పాలకులు, పోలీసులు ఇంత నిర్దుష్టంగా చెప్పగలగడం ఆశ్చర్య మైతే, వారి ప్రతి అడుగూ ఇంత తెలిసినవారు అడ్డుకట్ట వేయలేకపోవడం అమితాశ్చర్యం. పైగా, ఆదివారం దాడి తర్వాత ఆ రాత్రి అణువణువూ జల్లెడ పట్టామని భద్రతా దళాలు చెప్పినా, ఆ దగ్గరే దుండగులు పెట్టిన బాంబులు మర్నాడు పేలి మృతులు పెరగడం మన పనితీరును ప్రశ్నిస్తోంది.

రజౌరీ జిల్లాలో కొన్నిచోట్ల ముప్పుందని కొంతకాలంగా అనుమానిస్తున్నారు. గాలింపులూ జరిగాయి. అయినా సరే ఇలా ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు సాగడం అటు తీవ్రవాదుల తెగింపుకూ, ఇటు మన భద్రతా వైఫల్యానికీ నిలువుటద్దం. జిల్లాలో ఓ సైనిక శిబిరం బయట కాల్పుల్లో ఇద్దరు పౌరుల ప్రాణాలు పోయిన రెండు వారాల్లోనే ఈ ఘటన జరగడం గమనార్హం. సరిహద్దులోని అల్పసంఖ్యాకులే గురిగా పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు చేస్తున్న ఈ అరాచకం దాయాది దేశం సాధించదలుచుకున్నదేమిటో చెప్పకనే చెబుతోంది. పొరుగు దేశాలన్నిటితో భారత్ సదా సత్సంబంధాలే కోరుకుంటుంది. అలాగని తీవ్రవాదాన్ని బూచిగా చూపించి మనల్ని చర్చలకు తలొగ్గేలా చేయాలనుకుంటే కుదిరేపని కాదు. ఆ మాటే ఆ మధ్య జైశంకర్ కుండబద్దలు కొట్టారు.

జైశంకర్ సోమవారం వ్యాఖ్యానించినట్టు, అనేక దశాబ్దాలుగా సీమాంతర తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ పద్ధతులను యూరోపియన్ దేశాలు సహా అంతర్జాతీయ సమాజం నిర్ద్వంద్వంగా ఖండించకపోవడం మరీ ఘోరం. తీవ్రవాదాన్ని సహించబోమని జబ్బలు చరిచే అమెరికా సైతం భారత్‌తో భుజం భుజం కలుపుతూనే, పాక్‌తోనూ మంచిగా ఉంటోంది. 2018లో ట్రంప్ హయాంలో పెట్టిన నిషేధాన్ని తొలగిస్తూ, బైడెన్ హయాంలో అమెరికా గత ఏడాది పాక్‌తో ఎఫ్16 విమానాల ఒప్పందం పునరుద్ధరించింది. తీవ్రవాద వ్యతిరేక పోరాటంలో పాక్ భాగస్వామి గనకనే ఈ సైనిక, రక్షణ సాయమన్న అమెరికా మాట అతి పెద్ద జోక్. ఇక, ఇటీవలే భారత్, పాక్‌లలో దేన్నీ తాము వదులుకోలేమంటూ విదేశాంగ ప్రతినిధి చేసిన వ్యాఖ్య అగ్రరాజ్యపు నైజానికి తార్కాణం.

మాదక ద్రవ్యాలు, అక్రమ ఆయుధాల వ్యాపారం సహా అంతర్జాతీయ నేరాలెన్నో ముడిపడిన సీమాంతర తీవ్రవాదాన్ని కేవలం ఫలానా దేశపు తలనొప్పి లెమ్మని ఊరకుంటే ముప్పు మీదకొ స్తుంది. రోజూ తీవ్రవాదుల్ని భారత్‌కు ఎగుమతి చేస్తున్న పొరుగుదేశం పక్కలో పాము లాంటిదే. గతంలో హిల్లరీ క్లింటన్ అన్నట్లు, 'పెరట్లో పాములను పెట్టుకొని, అవి కేవలం పొరుగువాణ్ణే కాటేస్తాయనుకుంటే పొరపాటే!' ఆ సంగతి అమెరికా సహా అంతర్జాతీయ దేశాలన్నీ గ్రహించాలి.

భారత్ సైతం పాక్‌పై అంతర్జాతీయ వేదికలపై ధ్వజమెత్తుతూనే, అమెరికా పైనా కన్నేసి ఉంచాలి. మన పాలకులు కశ్మీర్ లోయలో పండిట్లు సహా స్థానికులపై తీవ్రవాద దాడులు 2019 తర్వాత పెరిగిన చేదునిజాన్ని గుర్తించాలి. తీవ్రవాదుల్ని కాక తీవ్రవాదాన్ని అంతం చేసే పనికి దిగాలి. స్థానికుల ఆశలు, ఆకాంక్షలకు పెద్ద పీట వేస్తూ, వారే పాలకులయ్యేలా చూడాలి. సానుకూల వాతావరణం కల్పించి, ఇప్పటికే అపరిమితంగా ఆలస్యమైన అసెంబ్లీ ఎన్నికలను జరిపించి, స్థానిక ప్రభుత్వ ఏర్పాటుతో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. ఇప్పుడు అదే మార్గం.

# ఐరోపా, అమెరికాకు నచ్చకున్నా రష్యా నుంచి చమురు కొంటాం



**వియన్నా:** ఐరోపా, అమెరికాలకు నచ్చకపోయినా సరే రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటూనే ఉంటామని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సోమవారం ఆస్ట్రియా జాతీయ ప్రసార సంస్థ ఓఆర్ఎఫ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. రష్యా నిరుడు ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దండెత్తినప్పుడే ఐరోపా దేశాలు ఎందుకు చమురు దిగుమతులను బంద్ చేయలేదని ప్రశ్నించారు. అప్పటి నుంచి అవి భారత్ కన్నా ఆరు రెట్లు ఎక్కువగా రష్యన్ చమురును దిగుమతి చేసుకున్నాయని ఆయన గుర్తు చేశారు. ఐరోపా దేశాలు తమ ప్రజలకు ఇబ్బంది కలగని రీతిలో రష్యన్ చమురు దిగుమతులను క్రమక్రమంగా తగ్గించుకొంటూ వచ్చాయన్నారు. 60,000 యూరోల తలసరి ఆదాయం గల ఐరోపా దేశాలు తమ ప్రజల ప్రయోజనాల కోసం అంతగా శ్రద్ధ తీసుకొంటున్నప్పుడు, కేవలం 2,000 డాలర్ల తలసరి ఆదాయం గల భారతీయుల ప్రయోజనాల గురించి తామెంత శ్రద్ధ వహించాలని జైశంకర్ ప్రశ్నించారు. చమురుకు ఎక్కువ ధర పోసే స్థితిలో భారత్ లేదని చెప్పారు. ఐరోపా దేశాలు రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గించి పశ్చిమాసియా నుంచి కొంటున్నందున మార్కెట్‌లో వాటి ధరలు పెరిగిపోతున్నాయన్నారు. ఒకప్పుడు భారత్‌కు కేవలం 0.2 శాతం చమురు దిగుమతులు రష్యా నుంచి వస్తే ఇప్పుడవి 20 శాతానికి చేరుకున్నాయి. సరిహద్దుపై భారత్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలను చైనా ఉల్లంఘించినందునే ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. భారతదేశంపై పాక్ రెచ్చగొడుతున్న సీమాంతర ఉగ్రవాదాన్ని చూసి ప్రపంచం ఆందోళన చెందాలని హెచ్చరించారు. పాకిస్థాన్ నగరాల్లో బాహాటంగానే ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడుస్తున్నా ఆ సంగతి అక్కడి ప్రభుత్వానికి తెలియదనుకోవాలా? అని ప్రశ్నించారు.

# విజయవాడ తూర్పు నియోజకవర్గ నేతలతో సమావేశం..

## - పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం



**అమరావతి :** విజయవాడ తూర్పు నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారంహొఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్త అయోధ్యరామిరెడ్డి, కృష్ణా జిల్లా అధ్యక్షుడు వెల్లంపల్లి శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు. సమావేశంలో ప్రతి కార్యకర్తతో విడివిడిగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై సీఎం జగన్ దిశానిర్ధేశం చేశారు.

- నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నాం
- కార్యకర్తలను కలుసుకోవడం దీని వెనుకున్న ఉద్దేశం
- అంతేకాకుండా మరో 14–15 నెలల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి
- గడపగడపకూ కార్యక్రమం ద్వారా మనం ప్రజల్లో మమేకం అవుతున్నాం
- ఎక్కడైనా ఎవరైనా అర్హులైన వారు మిగిలిపోతే వారికి కూడా మంచి జరగాలి
- దేవుడి దయతో మంచి పనులన్నీ చేయగలిగామని ప్రతి అక్కకూ, ప్రతి చెల్లెమ్మకూ వివరించాలి
- వారి ఆశీర్వాదాలు తీసుకోవాలి
- సచివాలయాల వారీగా కన్వీనర్లు, అలాగే ప్రతి 50 నుంచి 70 ఇళ్లకు గృహసారథులను పార్టీ నుంచి నియమింపచేస్తున్నాం
- పార్టీ కార్యక్రమాల్లో వారిని భాగస్వామ్యులను చేసుకుంటూ ముందుకు వెళ్తాం
- గృహసారథుల్లో ఒకరు కచ్చితంగా మహిళ అయి ఉండాలి
- ప్రజలతో పార్టీ క్యాడర్ మమేకం కావాలి
- ఏ ఒక్కరికైనా ఏ చిన్న సమస్య ఉన్నా, అర్హత ఉండి మిస్‌అయిపోతే దాన్ని పరిష్కరించి మంచి చేయాలి
- అర్హులెవ్వరూ కూడా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతో ఇంత ధ్యాస పెడుతున్నాం, గతంలో ఎవ్వరూ, ఎప్పుడూ ఇంత ధ్యాస పెట్టలేదు
- సంవత్సరంలో రెండుసార్లు అలాంటి వారికి అన్నీ మంజూరు చేస్తున్నాం
- రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 88శాతం ఇళ్లకు మంచి చేశాం
- ప్రతి అక్క, చెల్లెమ్మ పేర్లతో సహా చేసిన మంచిని పారదర్శకంగా చెప్పగలం
- అందుకనే రాష్ట్రంలో ఎప్పుడూ జరగని రాజకీయ మార్పు జరుగుతోంది.
- కుప్పంలాంటి చోట్ల మున్సిపాల్టీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు ఇలా అన్నీ 80 శాతానికి పైగా క్లీన్ స్వీప్ చేయగలిగాం
- విజయవాడ ఈస్ట్‌లో కూడా 21 వార్డుల్లో 14 చోట్ల గెలిచాం
- ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నచోట కూడా మనం అధికంగా వార్డులు గెలవగలిగాం
- మార్పు అనేది ప్రస్ఫుటంగా కనిపిస్తోంది
- దీనికి నిదర్శనమే కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు
- ఏమైనా సమస్యలు ఉంటే మనంలో మనం సర్దుబాటు చేసుకుందాం
- కచ్చితంగా 175 కి 175 సీట్లు గెలవాలి
- అలాంటి పరిస్థితి ఇవాళ రాష్ట్రంలో ఉంది
- వార్డులోకి వెళ్లినా, గ్రామంలోకి వెళ్లినా.. ప్రతి ఇంట్లోకూడా సంతోషం కనిపిస్తోంది
- మన ప్రాంతంలో స్కూళ్లు మారుతున్నాయి, చదువులు మారుతున్నాయి, ఆస్పత్రులు మారుతున్నాయి
- ఆర్బీకేల ద్వారా వ్యవసాయం మారుతోంది
- ఇంత మార్పు అన్నది ఎప్పుడూ కూడా జరగలేదు
- వచ్చే ఉగాది నుంచి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కూడా పూర్తిస్థాయిలో వస్తుంది
- విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాల్లో మనం తీసుకొచ్చిన మార్పులు అన్నీ కూడా పూర్తిస్థాయిలో ఫలితాలు ఇస్తాయి
- కాబట్టి ఈ ఎన్నికలకు మనం అంతా కలిసి కట్టుగా పనిచేయాలి
- ఎలాంటి విభేదాలున్నా పక్కనపెట్టాలి
- ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలి
- ఈసారి గెలిస్తే.. మరో 30 ఏళ్లు మనమే అధికారంలో ఉంటాం
- 30 ఏళ్లపాటు మంచి పరిపాలన ప్రజలకు అందిస్తాం
- నాకు ఎన్ని కష్టాలు ఉన్నాసరే.. బటన్ నొక్కే కార్యక్రమాన్ని నేను చేస్తున్నాను
- మీరు చేయాల్సిన పనులు మీరు చేయాలి. ఒకరికొకరు కలిసి ఈ ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలి
- ప్రతి ఇంటికీ వెళ్లి.. వారి ఆశీర్వాదాలు తీసుకోవాలి
- మనకు ఓటు వేయని వారి ఇళ్ళకు కూడా మనం వెళ్లాలి
- చేసిన మంచిని వారికి వివరిస్తే.. కచ్చితంగా వారిలో కూడా మార్పు వచ్చే అవకాశం ఉంటుంది
- మనం వెళ్లకపోతే తప్పు చేసినట్టు అవుతుంది
- అందుకనే ప్రతి ఇంటికీ వెళ్లాలి.హొఅందరి ఆశీర్వాదాలు కావాలి. మంచితనంతో మన ప్రయత్నం మనం చేయాలి అంటూ సీఎం జగన్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# ఫోన్ల వల్లే 89 మంది సైనికులు చనిపోయారు: రష్యా

**రష్యా :** దొనెట్స్క్‌లో ఉక్రెయిన్ క్షిపణి దాడి ఘటనపై రష్యా మరోసారి స్పందించింది. నూతన సంవత్సరం వేళ.. సైనికులు నిబంధనలను ఉల్లంఘించి మొబైల్ ఫోన్లను వినియోగించడం వల్లే ఈ దాడి జరిగిందని ఆరోపించింది. ఈ ఘటనలో మొత్తం 89 మంది సైనికులను కోల్పోయినట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం తెల్లవారుజామున రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఓ వీడియో ప్రకటన విడుదల చేసింది.

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఇటీవల భారీ ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. జనవరి 1న తూర్పు దొనెట్స్క్ ప్రాంతంలో రష్యా సైనికులు బస చేసిన శిబిరంపై ఉక్రెయిన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈ ఘటనలో వందల మంది సైనికులు మరణించినట్లు ఉక్రెయిన్ చెప్పగా.. 63 మంది సైనికులను కోల్పోయినట్లు రష్యా తొలుత ప్రకటించింది. అయితే ఈ ఘటన నేపథ్యంలో మాస్కో మిలిటరీ కమాండర్లపై సోషల్‌మీడియా వేదికగా ప్రజాగ్రహం మొదలైంది. ఈ క్రమంలో రక్షణ శాఖ స్పందించింది.

"మకివ్కాలో రష్యా సైనికులు బస చేసిన వొకేషనల్ కాలేజీపై ఉక్రెయిన్ నాలుగు క్షిపణులు ప్రయోగించింది. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నాం. అయితే ఈ దాడి జరగడానికి ప్రధాన కారణం మొబైల్ ఫోన్ల వినియోగమే. శత్రువుల ఆయుధాల పరిధిలో ఫోన్లపై నిషేధం ఉన్నప్పటికీ మా సైనికులు చాలా మంది



మొబైళ్లను ఆన్ చేసి ఉపయోగించారు. దీంతో శత్రువులు సిగ్నళ్లను ట్రాక్ చేసి మా సైనికుల కచ్చితమైన లొకేషన్‌ను గుర్తించి దాడి చేశారు. ఈ ఘటనలో 89 మంది సైనికులు మరణించారు" అని రష్యా లెఫ్టినెంట్ జనరల్ సెర్గీ సెవ్ర్యుకోవ్ ఆ వీడియోలో వెల్లడించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూస్తామని, ఈ ఘటనలో బాధ్యులకు శిక్ష తప్పదని తెలిపారు. కాగా.. మృతుల్లో ఎక్కువ మంది రిజర్విస్టులే. ఇటీవలే వీరంతా సైన్యంలో చేరి యుద్ధంలో పాల్గొన్నట్లు సమాచారం.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శనివారం అర్ధరాత్రి రష్యా అధ్యక్షుడు పుతిన్ జాతిని ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది క్షణాల తర్వాత ఈ దాడి జరిగింది. ఈ ఘటనలో 400 మంది రష్యా సైనికులు హతమయ్యారని, మరో 300 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ ప్రకటించింది. అయితే రష్యా మాత్రం 89 మంది మరణించినట్లు అంగీకరించింది. కాగా.. ఈ దాడికి ఉక్రెయిన్.. అమెరికా తయారీ 'హిమార్స్' రాకెట్లను ఉపయోగించింది. లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో చేరడంలోహొహిమార్స్ రాకెట్లకు తిరుగులేదు. ఇదిలా ఉండగా.. దొనెట్స్క్ ఘటన నేపథ్యంలో కీవ్‌పై రష్యా ప్రతీకార దాడులు చేపడుతోంది.

# తప్పతాగి.. విమానంలో మహిళపై మూత్రవిసర్జన



**దిల్లీ :** విమానంలో ఓ ప్రయాణికుడు మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించాడు. బిజినెస్ క్లాసులో తోటి ప్రయాణికురాలిపై మూత్ర విసర్జన చేశాడు. అయినా, సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విమానం ల్యాండ్ అయ్యాక దర్జాగా వెళ్లిపోయాడు. గతేడాది నవంబరులో ఎయిరిండియా విమానంలో జరిగిన ఈ దిగ్భ్రాంతికర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..

గత ఏడాది నవంబరు 26న న్యూయార్క్ నుంచి దిల్లీ వచ్చిన ఎయిరిండియా విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 70 ఏళ్ల పైబడిన ఓ వృద్ధురాలు బిజినెస్ క్లాసులో ఉండగా.. మద్యం మత్తులో ఉన్న ఓ ప్రయాణికుడు ఆమె సీటు దగ్గరకు వచ్చి ఆమెపై మూత్రవిసర్జన చేశాడు. ఆ తర్వాత కూడా అక్కడి నుంచి కదలకపోవడంతో మరో ప్రయాణికుడు వచ్చి బలవంతంగా పంపించారు. భోజనం తర్వాత విమానంలో లైట్లు ఆర్పేసిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

దీంతో ఆ మహిళ విమాన సిబ్బందికి ఫిర్యాదు చేశారు. ప్రయాణికుడిహొచర్య కారణంగా తన దుస్తులు, బ్యాగు తడిచిపోయాయని తెలిపారు. దీంతో సిబ్బంది ఆమెకు మరో జత దుస్తులు, స్లిప్పర్స్ ఇచ్చారు. అంతేగానీ, ఆ ప్రయాణికుడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ల్యాండ్ అయిన తర్వాత అతడు దర్జాగా వెళ్లిపోయాడు. ఎయిరిండియా విమాన సిబ్బంది తీరుతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ మహిళ.. ఘటన జరిగిన మరుసటి రోజు ఆ సంస్థ ఛైర్మన్ చంద్రశేఖర్‌కు లేఖ రాశారు.

"తడిచిపోయిన సీట్లో నేను కూర్చోలేనని చెప్పడంతో సిబ్బంది కూర్చునే సీటు కేటాయించారు. గంట తర్వాత నన్ను తిరిగి నా సీట్లోకి వెళ్లిపొమ్మన్నారు. షీట్లతో కవర్ చేసి, డిస్‌ఇన్ఫెక్టెంట్‌తో స్ప్రే చేసినా అక్కడ వాసన పోలేదు. నేనుహొకూర్చోలేనని చెప్పడంతో తిరిగి సిబ్బంది కూర్చునే సీట్లోకే పంపించారు. బిజినెస్ క్లాసులో సీట్లు ఖాళీగా ఉన్నా నాకు కేటాయించలేదు" అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే కొన్ని వారాల క్రితం ఈ ఘటన జరగ్గా.. ఆలస్యంగా బయటకు రావడం గమనార్హం.

అతడిపై 30 రోజుల నిషేధం: ఎయిరిండియా

ఈ లేఖ తర్వాత ఎయిరిండియా ఓ అంతర్గత కమిటీని ఏర్పాటు చేసినట్లు ఎయిర్‌లైన్ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనిపై తాజాగా ఎయిర్‌లైన్ స్పందించింది. సదరు ప్రయాణికుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. దీంతో పాటు, ఆ ప్రయాణికుడు తమ విమానాల్లో ప్రయాణించకుండా 30 రోజుల పాటు నిషేధం విధించినట్లు ఎయిరిండియా వెల్లడించింది. అంతేగాక, అతడిని నో–ఫ్లై జాబితాలో చేర్చాలని డీజీసీఏకు సిఫార్సు చేసినట్లు తెలిపింది. ప్రస్తుతం దీనిపై డీజీసీఏ కమిటీ దర్యాప్తు చేస్తోంది. ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఎయిరిండియాను ఆదేశించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# కర్ణాటక మఠాధిపతి లైంగిక వేధింపుల కేసులో కీలక మలుపు

**బెంగుళూరు :** కర్ణాటకలో సంచలనం సృష్టించిన మఠాధిపతి శివమూర్తి మూరుగ లైంగిక వేధింపుల కేసు కీలక మలుపు తిరిగింది. అత్యాచార ఆరోపణల నేపథ్యంలో బాధిత బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించగా వారిపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదని తేలింది. టీనేజ్ బాలికలకు చిత్రదుర్గ జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన నివేదిక తాజాగా బయటకొచ్చింది. ఇందులో బాలికలపై అత్యాచారం జరిగినట్లు కనిపించలేదని.. వారి జననాంగాల్లో ఎలాంటి గాయాలు గుర్తించలేదని వెల్లడైంది.

కాగా 2019 నుంచి 2022 వరకు మురుగ మఠం పీఠాధిపతి డాక్టర్ శివమూర్తి మురుగ శరణారావు స్వామిజీ తమను లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఆయన ఆశ్రమంలో చదువుకుంటున్న ఇద్దరు బాలికలు ఆరోపించిన విషయం తెలిసిందే. బాలికల ఫిర్యాదు మేరకు మైసూరు పోలీసు స్టేషన్‌లో ఆగష్టు 26న శివమూర్తిపై పోక్సో కేసు నమోదైంది. తరువాత కేసును చిత్రదుర్గ గ్రామీణ పోలీస్ స్టేసన్‌కు బదిలీ చేశారు. రాష్ట్రంలో మఠాధిపతికి వ్యతిరేకంగా తీవ్ర దుమారం రేగడంతో పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి చిత్రదుర్గ జిల్లా జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

కేసు నమోదు చేసిన రెండు రోజులకు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిత్రదుర్గలోని ఆశ్రమంలో తమపై పదేపదే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వెల్లడించిన మైనర్ బాలికల స్టేట్‌మెంట్‌కు విరుద్ధంగా మెడికల్ రిపోర్టులో వెల్లడైంది. తాజాగా ఆ నివేదికను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు(ఎఫ్ఎస్ఎల్) పంపించారు. అయితే ఫైనల్ రిపోర్ట్ ఎఫ్ఎస్ఎల్ నివేదికపై ఆధారపడి ఉండనున్నట్లు వైద్య పరీక్షల నివేదికలో పేర్కొన్నారు. అయితే అక్టోబర్‌లో మరో నలుగురు బాలికలు శివమూర్తిపై ఇవే ఆరోపణలు చేశారు. కానీ వారి వైద్య పరీక్షల నివేదికలు ఇంకా రావాల్సి ఉంది.

# రాష్ట్రానికికి ఇదేం ఖర్మ: మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి



**(వి న్యూస్ రాయచోటి):** రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి అన్న క్యాంటీన్, ఉచిత ఇసుక, రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, పెళ్లి కానుక, రైతు రుణమాఫీ, రైతు రథం, అన్నదాత సుఖీభవ, బిసి కార్పొరేషన్ రుణాలు, ఆదరణ పథకం, కాపు రిజర్వేషన్ కాపు కార్పొరేషన్ రుణాలు, నిరుద్యోగ భృతి చంద్రన్న చేయుత, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, చంద్రన్న బీమా, రాజధాని అమరావతి పనులు, విద్యుత్ పోలవరం టెండర్లు, సాగునీటి ప్రాజెక్టులు, బందరు పోర్టు, ఎన్టీఆర్ జలసిరి, నీరు చెట్టు, వంటి 9 అంశాలతో కూడిన, పచ్చని కరపత్రాన్ని ముదిరించి పంపిణీ చేస్తునే టిడిపి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్, పార్టీ కార్యకర్తలతో కలిసి రమేష్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల పెన్షన్లు తొలగించారు. నిజమైన ఓటర్ కార్డులను తీసేశారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక వైకాపా పాలనతో రాష్ట్రం అదోగతి పాలయిందని ఆయన ధ్వజమెత్తారు. వీధుల్లో రోడ్లన్నీ రాళ్లు, గుంతలు,చెత్త మీద పన్ను వేసిన ఘనత జగన్ కే దక్కుతుందని రమేష్ రెడ్డి ఎద్దేవ చేశారు.రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపా ఇంటికి పంపడం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి కొట్టే చలపతి, రాయచోటి రూరల్ మండల అధ్యక్షుడు మురికినాటి సుబ్బారెడ్డి, వీరభద్ర స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీప్రసాద్, రాయచోటి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు వతన్ సలీం, తెలుగుదేశం పార్టీ యువజన అధ్యక్షుడు మన్సూర్, టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నసీబ్ జాన్, హసీనా, న్యూ ఆంధ్ర ముబారక్, సయ్యద్, పాత రాయిచోటి సాయి, హాజీ, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంక్రిమెంట్ కట్ చేసే ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట ప్రభుత్వం

**(వి న్యూస్ విజయవాడ):** చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి ఆలయంలో అవినీతికి పాల్పడి రుజువైనందున ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి వేతనంలో యాన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంటును కట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. 24 డిసెంబర్ 2013 న అప్పటి లోకాయుక్త బి సుభాషిని రెడ్డికి ఫిర్యాదు చేసిన కృష్ణాజిల్లా ఉయ్యూరు కి చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ వెండి కొనుగోళ్లలో భారీగా అక్రమాలు, రాహు కేతు పూజకు సంబంధించిన నకిలీ టిక్కెట్లు అవినీతిపై తొమ్మిది సంవత్సరాలు కొనసాగిన సుదీర్ఘ విచారణ అనంతరం రాష్ట్ర దేవాదాయ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ యాన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ కట్ చేస్తూఉత్తర్వులు జారీ చేశారు అని సామాజిక కార్యకర్త జంపానశ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలియజేశారు.



Late Justice Shri B. Subhashan Reddy
First Human Rights Commission Chairman, A.P
Lokayukta
Chief Justice of Kerala & Madras High Courts
Judge of the Andhra Pradesh High Court

# రన్నింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులందరికి ఫైనల్ ఎగ్జామ్ కి అనుమతించాలి.

## మాలోతు సాగర్ సీపీఎం పార్టీ కార్యదర్శి రంగశాయిపేట ఏరియా కమిటి




**(వి న్యూస్ వరంగల్):** కిల వరంగల్ మండలం నాయుడు పంపు జంక్షన్ యందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ రంగశాయి పేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ హాజరై మాట్లాడుతూ నిరుద్యోగులను మభ్యపెట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ పోలీస్ బోర్డ్ వ్యవహరిస్తుందనీ అలాగే దేశం లో ఎక్కడ లేని విధానాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీస్ బోర్డ్ వ్యవహరిస్తుంది ఇంతకు ముందు 2015 నోటిఫికేషన్ 2018 నోటిఫికేషన్ లో వున్న ఈవెంట్స్ ని కాదని కొత్తగ్గా ఈవెంట్స్ పెడుతూ అభ్యర్థుల ప్రాణాలతో చాలగాటం ఆడుతున్నారు అని అన్నారు పురుషులకు 800 మీటర్స్ బదులు 1600 మీటర్స్ అమ్మాయిలకు 100 మీటర్స్ బదులు 800 మీటర్స్ పెడుతున్నారు ఇదేగాక లాంగ్ జంప్ 3.8 బదులు 4 మీటర్స్ పెట్టి అందరిని డిస్కువాలిఫై చేసున్నారు ఏ రాష్ట్రం లో లేని ఈవెంట్స్ తెలంగాణ పోలీస్ బోర్డ్ పెట్టడం ఏంటని అన్నారు ఆర్మీ లో కూడా లేని విదంగా మన రాష్ట్రం పోలీసులు వ్యవహరిస్తున్నారు ఎత్తు కొలతలలో డిజిటల్ పరికరాలు పెట్టి కూడా చాలా మంది అభ్యర్థులను డిస్కువాలిఫై చేస్తున్నారు ఇంతకీ ముందు నోటిఫికేషన్ లో ఎత్తు లో క్వాలిఫై ఐనా అభ్యర్థులు కూడా ఇప్పుడు దూరం ఐపోతున్నారు అమ్మాయిలు కొంతమంది పెళ్లిళ్ళు ఐయ్యక పిల్లలు కనడం తో ఆపరేషన్ ఐనా వాళ్ళు 800 మీటర్స్ రన్నింగ్ చేసాక షాట్ పుట్ వేసి లాంగ్ జంప్ చెయ్యలేక పోతున్నారు మన అందరికి ఇండ్లలో ఆడపడుచులు ఉన్నారు కదా ఇంత కఠినంగా వ్యవహరించడం ఏంటి అని అన్నారు ఎప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి , తెలంగాణ పోలీస్ బోర్డ్ అధికారులు జోక్యం చేసుకొని రన్నింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులను వెంటనే మేన్స్ పరీక్షలకు అనుమతించాలని కోరుకుంటున్నాము లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిరసనలు చేపడుతాము అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు బి. సాంబమూర్తి గణేపాక ఓదెలు కేవీపీస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్ సోషల్ మీడియా ఇంచార్జ్ గజ్జ చందు సతీష్ ఇమ్మడి శ్రీనివాస్ జన్ను భారత్ రామ సందీప్ కలకోటి శ్యామ్ కొత్తూరి అనిల్ కొత్తూరు రాజు బక్కి శివ రవి క్రాంతికుమార్ ఎండి అజ్జు అతిక్ కోటి రాజరాపు రాజు ఎండి యాకుబ్ పాషా తూర్పటి కవిత విజయ బ్లేసి ఉసిల్ల దీప అనీల్ రాజు రఘుపతి రమేష్ సంపత్ చరణ్ మొగుళ్ళ అనీల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పాతగణేశునిపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

## ముడేల వెంకటేశ్వర రెడ్డి



**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల మండలంలోని పాతగణేశునిపాడు గ్రామ సచివాలం వద్ద నేడు గురువారం సాయంత్రం 5:00 గంటలకు గురజాల శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి గడప గడప కార్యక్రమం సంబంధించి, ప్రోగ్రాం రూట్ మ్యాప్ కార్యక్రమం వివరాలు గ్రామ వైయాస్సార్సీపి నాయకులకు, సచివాలయం సిబ్బందికి, వాలాంటిరలకు కార్యక్రమం వివరాలు సూచించిన .ఎంపీపి ముడేల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడిఓ జి కాశయ, ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు గ్రామ సర్పంచి మేకల శ్రీనివాసరావు, కన్వీనర్లు ఎ శివ , శెట్టిపల్లి పూర్ణ, యస్ కె భాష , ప్రేమ్ కుమార్ , సచివాలయం సిబ్బంది వాలాంటిర్లు.హో

# వైద్యరంగంలో అంజిరెడ్డి హాస్పిటల్ ఉచిత సేవలు




**(వి న్యూస్. పిడుగురాళ్ల ):** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం నందు డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో మెదడు వెన్నుముక సర్జరీలు, ఫిట్స్, పక్షపాతము, నరాల బలహీనత, మెడనొప్పి, తిమ్మిర్లు నరాల నొప్పులు, మొదలైన వ్యాధులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య నిపుణులు ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ విద్యాసాగర్ విచ్చేసి ఉన్నారు. వైద్యరంగంలో ఎంతో పేరుగాంచిన అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారు సగర్వంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజలందరూ వచ్చి ఈ సేవలను వినియోగించుకోవాలని వారు తెలియజేశారు. అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఫ్రీగా టెస్టులు చేయడం ఖరీదైన టెస్టులను కూడా ఉచితంగా చేయడం చాలా గర్వించదగ్గ విషయమని వారు తెలియజేశారు.ప్రతిబుధగారువారం న్యూరాలజీ ,న్యూరో సర్జరీ విభాగంలో డాక్టర్ విద్యాసాగర్ ప్రతి శుక్రవారం కార్డియాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ కోట శబరి గిరీష్ అందుబాటులో ఉంటారు. 24/7 వైద్య సేవలు అందిస్తామని అంజిరెడ్డి హాస్పిటల్ యాజమాన్యం తెలియజేసింది. ఈరోజు 50 మంది పేషెంట్లు చెకప్ చేయించుకున్నారన్నారు. పిడుగురాళ్ల పట్టణ ,పరిసర గ్రామాల ప్రజలందరూ కూడా ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఆరోగ్యవంతులుగా ఉండాలని వారు తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వర్యంలో 23న రౌండ్ టేబుల్ సమావేశం

**(విన్యూస్, విజయవాడ):** ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన విజయవాడలో జరుగనున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనాల్సిందిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణను నేడు విజయవాడ దాసరి భవన్‌లో ఆయా సంఘాల నేతలు కలిసి ఆహ్వానించారు. రాష్ట్రంలో సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం తగు సూచనలు ఇవ్వాల్సిందిగా రామకృష్ణను కోరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ ఛైర్మెన్‌ల సమస్యలు పరిష్కరించాలని, కేంద్రం విడుదల చేసిన నిధులను గ్రామ పంచాయితీ అభివృద్ధికే వినియోగించాలని కోరుతూ చేపట్టనున్న పోరాటంలో భాగస్వాములు కావాలని, ఈ నెల 23న జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆయనకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ (వైసిపి పార్టీ), ఉపాధ్యక్షులు రావిళ్ల సుధాకర్ (వైసిపి పార్టీ), ఆర్గనైజింగ్ కార్యదర్శి వేల్పుల జయపాల్ (వైసిపి పార్టీ), రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సన్యాసినాయుడు (జనసేన పార్టీ), రాష్ట్ర అధికార ప్రతినిధి గల్లా తిమ్మతి (జనసేన పార్టీ), రాష్ట్ర కార్యదర్శి కాగిత గోపాలరావు (టి.డి.పి), ఆర్గనైజింగ్ కార్యదర్శి ముప్పనేని రవిప్రసాద్ (టి.డి.పి), సర్పంచ్ యన్. లెనిన్ బాబు (సిపిఐ) తదితరులు రామకృష్ణను కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్‌లు కూడా ఉన్నారు.


**V స్మార్ట్ యాడ్స్**

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్.
9246761404
08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి: **చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్**
గొడుగుపేట-మచిలీపట్నం
సెల్:9182197822
9121605277

**LOANS**
HOME LOANS
BUSINESS LOANS...
PLEASE CONTACT:
9399936609

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి.
మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**వి స్మార్ట్ యాడ్స్**
కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
----------
సంప్రదించండి 9848667347

**LOANS**
BUSINESS LOANS
MORTIGAGE LOANS
CONTACT: 9491624334

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి:
7095129660

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును.
కావల్సిన వారు సంప్రదించండి:
సెల్: 7032931205
సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం







**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్)
సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల)
సెల్:7032931205

**శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము**
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును.
సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

**రత్నం కంప్యూటర్స్**
మాచే ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు
20సం॥ల అనుభవం గల కంప్యూటర్ శిక్షణ సంస్థ. డైరెక్టర్ చే నడపబడు సంస్థ. మావద్ద ప్రత్యేక శ్రద్ధతో కంప్యూటర్ కోర్సులు నేర్పబడును.
M.S. OFFICE
D.T.P., TALLY.ERP9.,
INTERNET - CONCEPTS
HARD WARE
కంప్యూటర్ హార్డ్‌వేర్ చేయబడును. నేర్పబడును
రత్నంకంప్యూటర్స్, జవ్వారుపేట, వాణిహాస్పటల్ ఎదురుగా.మచిలీపట్నం.
సంప్రదించండి: 9885789811

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే
బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
నందిని ఆటోమొబైల్
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

# జగన్నాథ స్వామి దేవాలయంలో పూజలు



**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం జగన్నాధపురం లో వేంచేసి ఉన్న పురాతన శ్రీ సుభద్ర బలరామ సహిత జగన్నాథ స్వామి దేవాలయంలో బుధవారం జగన్నాథ స్వామి వారికి లక్ష తులసి దళార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీ ఆంజనేయ స్వామి వారికి నాగవల్లి అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు బృందావనం సుధీర్ ఆచార్యులు ఆధ్వర్యంలో 15 మంది రుతువికులు ఉదయం నుండి సుదర్శన్ హెూమం, అనంతరం లక్ష తులసి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమం వీక్షించడానికి మచిలీపట్నంలో పలు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు జగన్నాధపురం మహిళా సంఘం ఆధ్వర్యంలో గోవింద నామాలు, సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. తోట వీరాంజనేయులు ప్రసాద్ దంపతులిచే పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ మాజీ ట్రస్టీలు లంకిశెట్టి బాలాజీ, మాదిరెడ్డి అంజిబాబు, డి.భారత్, పూజా కార్యక్రమాలు పర్యవేక్షించారు.

# ఊట్ల మల్లికార్జున రావు కి శ్రద్ధాంజలి



**(వి న్యూస్ గూడూరు):** బుధవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గూడూరు మండలం పోలవరం గ్రామ శ్యాం ప్రసాద్ చేనేత సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఊట్ల మల్లికార్జున రావు 87 సంవత్సరాలు ఆయన కొన్ని రోజుల నుండి ఆరోగ్య సమస్యతో బాధపడుతూ బుధవారంహొహొహొఉదయం 6 గంటలకు శివక్యు చెందినారు.హొబిజెపి ఆధ్వర్యంలో వారి ప్రార్థిహ దేహానికి పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించిన బిజెపి జిల్లా నాయకులు పంతం వెంకట గజేంద్ర రావు పుప్పాల రామాంజనేయులు( రాము )బల్ల గంగాధర్ పిచ్చుక గురుజీ కుమార్ బూ లసర హేమ వెంకటేశ్వరరావు శ్రద్ధాంజలి ఘటించారు వారి కుమారులు ఊట్ల సుబ్బయ్య శ్యాం ప్రసాద్ బుజ్జి కి సంతాపం తెలియజేశారు. వారు ఆర్ ఎస్ ఎస్ జేష్ట కార్యకర్తగా భారతీయ జనసంఘ బీజేపీ నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి చేనేత కార్మికుల సమస్యలపై ఆయనకు మంచి అవగాహన శ్యాంప్రసాద్ సొసైటీ ఉన్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయులు ఉట్ల మల్లికార్జున రావుహొబీజేపీ సీనియర్ నాయకులు వి రామారావు బండారు దత్తాత్రేయ వెంకయ్యానాయుడు విద్యాసాగర్ రావు కిషన్ రెడ్డి: సోము వీర్రాజు అనేకమంది.హొహొనాయకులను పోలవరం శ్యాం ప్రసాద్ చేనేత సొసైటీ ఆహ్వానించి మంచి సత్సంబంధం కలిగిన పెద్దలు ఉట్ల మల్లికార్జున రావు అని ఆయన లేని లోటు పార్టీకి తీరని దని వక్తలు కొనియాడారు.

# రామేశ్వరాలయంలో శివముక్కోటి ఉత్తర ద్వార దర్శనానికి ప్రారంభమైన ఏర్పాట్లు.



**(వి న్యూస్ తెనాలి):** లయకారుడైన పరమేశ్వర పరివారాన్ని ఉత్తర ద్వార దర్శనంలొ దర్శించుకునే మహదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పర్వత వర్ధనీసమేత రామేశ్వర స్వామి ఆలయ ఈవో రమణకుమారి కోరారు. ఈనెల 6వ తేదీ శుక్రవారం శివముక్కోటి ఉత్తర ద్వార దర్శన సేవ తెల్లవారు జామున ఐదు గంటల 30 నిమిషాలకు ప్రారంభిస్తామని ఈవో రమణకుమారి బుధవారం మీడియాకు తెలిపారు. .జంగమదేవర అన్నదానసేవాసమాజం కోశాధికారి వుప్పల వరదరాజులు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలకు పైగా జంగమదేవర అన్నదానసమాజం ,శివ ముక్కోటి వేళ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల జంగమదేవర లను ఆహ్వానించి,వారికి భక్తిమీర వస్త్రదాన,అన్నసమారాదన సేవలను నిర్వహించడం జరుగుతుందని అదే ఆనవాయితీ శుక్రవారం ఆలయ ప్రాంగణంలొ ఏర్పాటు చేసినట్లు వరదరాజులు తెలిపారు.

హొసమావేశంలొ జంధ్యాల సుబ్రమణ్యం, మేడా బదరీనారాయణ, పెంద్యాల సుబ్బారావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కేవలం 7 శాతం వడ్డీతో రైతులకు పాడి గేదలు కొనుగోలు చేయుటకు రుణాలు - ఎస్.బి.ఐ రీజినల్ మేనేజర్ రాధిక



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మండపంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాలసంఘాల అధ్యక్షులుతో, పాల ఉత్పత్తి దారులకు రుణాలు అందించే నిమిత్తం బుధవారం ఉదయం సమావేశమయ్యారు. కేవలం 7శాతం వడ్డీతో రైతులకు పాడి గేదలు కొనుగోలు చేయుటకు రుణాలు అందిస్తామని ఎస్.బి.ఐ రీజినల్ మేనేజర్ పి. రాధిక అన్నారు. లోన్ పై వడ్డీ సకాలంలో చెల్లించిన ఎడల 3 శాతం వడ్డీ రాయితిగా తిరిగి రైతులకు చెల్లించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ మాట్లాడుతూ రైతులు సొసైటీ అధ్యక్షులు స్టేట్ బ్యాంక్ అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణామిల్క్ యూనియన్ జనరల్ మేనేజర్ జి. అనిల్ కుమార్, ఎం.సి.సి హనుమాన్ జంక్షన్ మేనేజర్ వి.వి సంపత్ కుమార్, చీఫ్ మేనేజర్ టి.రామతీర్థం ప్రసాద్, మేనేజర్ టి.వి.వి సత్యనారాయణ, హనుమాన్ జంక్షన్ ఎస్.బి.ఐ చీఫ్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ జి.నరేంద్ర, పాల సంఘాల అధ్యక్షులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# 8న జిల్లా స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్

**(విన్యూస్ మచిలీపట్నం ):** ఉమ్మడి జిల్లాల,,జిల్లాస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ ఎన్టీఆర్ జిల్లా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో 8వ తేదీ ఆదివారం ,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ 7 ఎసైడ్. ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన కృష్ణాజిల్లా ఫుట్బాల్ క్రీడాకారులు ఆదివారం ఉదయం ఏడు గంటలకు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కృష్ణాజిల్లా డి.ఎస్.డి.ఓ తెలిపారు.

# పేరుపాలెం బీచ్ ఆక్రమణలు తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి





**(వి న్యూస్ నరసాపురం):** బుధవారం మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ ఆక్రమణలు తొలగించిన ప్రాంతాన్ని, సబ్ కలెక్టరు, తహశీల్దారు , మండల సర్వే అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు పరిశీలించి ,అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని , అనుమతులు లేకుండా ఏటువంటి కట్టడాలు గాని ఆక్రమణలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టరుహొపి.ప్రశాంతి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ,తహశీల్దారు జి. అనితా కుమారి,సర్వే సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం ప్రత్యేక రాధనలు



**(వి న్యూస్ మచిలీపట్నం):** పరాసుపేట మచిలీపట్నం ఆర్పీఎం చర్చి నందు ప్రతి మంగళవారం సాయంత్రం పునీత పాదుషాపురి అంతోని వారి గౌరవార్ధం జరుగు ప్రార్ధనలో మచిలీపట్నం. ఇతర గ్రామాల నుండి క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. రెవ ఫాదర్ లాము జయరాజు ఆధ్వర్యములో జరుగుతున్న ఈ దివ్య బలి పూజలని ఈ మంగళవారం ఫాదర్ రవి నిర్వహించారు. 9 మంగళవార నవీన ప్రార్ధనలు, 13 ప్రత్యేక మంగళవారాలు ప్రార్ధనలో పాల్గొన్న వారికి ఎన్నో అద్భుత కార్యములు జరుగుచున్నవి. మేలులు జరిగిన వారు సాక్ష్యములు హెుఇస్తున్నారు. సిస్టర్స్ విన్సెంట్ పాల్ సొసైటీ సభ్యులు, సలహా మండలి సభ్యులు. క్రైస్తవ భక్తులు, ఉపదేశి ఏ ఐ సి సి సభ్యులు మువ్వల యోహాను, కారే ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీలకు యూనిఫాం పంపిణీ



**(వి న్యూస్ తెనాలి):** రైతు ప్రయోజనకరమైన వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీలకు మౌలికంగా యూనిఫాం పంపిణీ అంశం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాచరణలొ భాగమేనని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గం ఏర్పాటుచేసిన హమాలీల యూనిఫాం పంపిణీ కార్యక్రమం లొ ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని, హమాలీలకు యూనిఫాం పంపిణీ లాంచనంగా ప్రారంభించారు. 56మంది హమాలీలకు ఒక్కొక్కరికి రెండుజతల కాకి యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాలేదా నశీం,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అవుతు సీతానాగిరెడ్డి, యార్డ్ కార్యదర్శి జెవి.సుబ్బారావు తదితర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# విఘ్నేష్ ఫెర్టిలిటీ & చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అరుదైన ఐవిఎఫ్ చికిత్సలు




**(వి న్యూస్ విజయవాడ):** నగరంలో గత 15 సంవత్సరాలుగా మాతృమూర్తులకు ఎన్నోరకాల సేవలనందిస్తూ వారి ఆదరాభిమానాలను చూరగొన్న విఘ్నేష్ ఫెర్టిలిటీ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్, శిఖామణి సెంటర్ నందు ఇటీవల ఇద్దరు మహిళలకు జరగనటువంటి ఐవిఎఫ్ ప్రొసీజర్ ద్వారా బిడ్డలకు జన్మనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో హాస్పిటల్ వేనేజింగ్ డైరెక్టర్ ఫెర్టిలిటీ వైద్య నిపుణులు డా.కొడాలి వల్లి హస్పిటల్ సిబ్బంది పాల్గోన్నారు. ఈ సందర్భంగా డా. కొడాలి వల్లి మాట్లాడుతూ యమ్. సంధ్యారాణి, భర్త కనకరాజు, గణపవరం , యమ్. సరిత భర్త దుర్గాప్రసాద్, కబేలా సెంటర్ కు చెందిన ఇరువురు మహిళలకు 10 సంవత్సరాల క్రితం పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ జరిగిందని అయితే, దురదృష్టవసాత్తు వారు. పిల్లలు పోయిన సంవత్సరం మరణించడం జరిగిందని తెలుపుతూ, వీరికి మరల ఐవిఎఫ్ ప్రక్రియ ద్వారా పిల్లలు జన్మించారని, వీరిద్దరికీ మరల పిల్లలు కలిగేల చేసినందుకు మేము గొప్ప వరంలా భావిస్తున్నామని, వారు కోల్పోయిన బిడ్డలు జన్మించినందుకు ఆనందిస్తున్నామని తెలిపారు. ఈ విధంగా పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ అయిన దాదాపు దశాబ్దకాలం తర్వాత వారికి ఐవిఎఫ్ ద్వారా పిల్లలు పుట్టారని తెలిపారు. తల్లులు , వారి పిల్లలు ఆరోగ్యంగా వున్నట్ల తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన ఎమ్. సంధ్యారాణి , ఎమ్. సరిత మాట్లాడుతూ పిల్లలను. కోల్పోయి పుట్టేడు దుఃఖంలో దిక్కుతోచని పరిస్థితులో ఉన్న మాకు విఘ్నేష్ ఫెర్టిలిటి %డ% చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టరు కొడాలి వల్లి , ఒక దేవతలా కనిపించారని, వారి యొక్క వైద్య సలహాలు , మాపట్ల చూపిన వ్యక్తిగత శ్రద్ధ కారణంగా బుధవారం మేము మరలా మాతృమూర్తులమైనందుకు ఎంతో ఆనందంగా ఉందని, డా. కొడాలి వల్లి కి హాస్పటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# విజ్ఞాన్స్ అధ్యాపకుడికి జాతీయస్థాయి పేటెంట్



**(వి న్యూస్ చేబ్రోలు):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని ఇంగ్లీష్ డిపార్ట్మెంట్కు చెందిన ప్రొఫెసర్ గోమఠం మోహనాచార్యులకు జాతీయస్థాయి పేటెంట్ మంజూరైందని వర్సిటీ వైస్ చాన్స్లర్ కార్యాలయం బుధవారం తెలియజేసింది. " లాంగ్%--%టర్మ్ ఎడ్యుకేషనల్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండియన్ క్లాస్రూమ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ప్రముఖ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీస్ ఇండియన్ అథారిటీ పేటెంట్ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందని వెల్లడించింది. విజన్ 2030 ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేదిశలో తరగతి గదిలో నిర్వర్తించాల్సిన భాష పాత్ర ప్రణాళికలు, ఆచరణాత్మక తీరు తెన్నుల స్వరూప స్వభావాలను వివరించడం వలన పేటెంట్ లభించిందని తెలియజేసింది. ఈ పేటెంట్ రూపకల్పనలో జీ.నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, విద్యా జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాశాలలోని అధ్యాపకులతో సంయుక్తంగా ఇండియన్ పేటెంట్ను పొందారని పేర్కొంది. జాతీయస్థాయి పేటెంట్ను పొందిన ప్రొఫెసర్ గోమఠం మోహనాచార్యులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279